# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి




### జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5, (ప్రజా జ్యోతి ) జిల్లావ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పూరి గుడిసెలు, అర్హులైన లబ్ధిదారుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, తహసీల్దార్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మండల స్థాయి సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పూరి గుడిసెల సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా సర్వే ప్రగతిని పరిశీలించి, పెండింగ్‌లో

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 6 | ఆగస్టు | 2026 • పేజీలు : 6



- కొత్తగూడెం కార్పొరేషన్ అప్పుల పాలు?
- రూ. 600 కోట్ల లోన్ ప్రతిపాదన వెనుక భారీ అంతర్గత వ్యూహం?
- చిన్న పనులకే ప్రెస్ మీట్లు పెట్టే నేతలు... ఈ 'భారీ వ్యవహారం'పై ఎందుకు పెదవి విప్పడం లేదు?
- ఇది చివరికి ఎవరి 'వ్యక్తిగత హననానికి' వేదికవుతుందో మరి..?




2 లో

# నట్టేట ముంచేందుకే నడుం బిగించారు..?




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌ను అనవసరంగా అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి నట్టేట ముంచేందుకే ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయ్యారా? అంటే అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది. సుమారు రూ. 600 కోట్ల మేర లోన్ తీసుకొచ్చేందుకు వెనుక నుంచి చకచకా పావులు కదుపుతుండటం ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది.

• భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# ఈ నెలలోనే గోదావరి రెండో వంతెనపై రాకపోకలు



### రిటైనింగ్ వాల్‌తో అప్రోచ్ రోడ్డు రక్షణ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బూర్గంపహాడ్,ఆగస్టు5 (ప్రజా జ్యోతి): భద్రాచలంలోని గోదావరి రెండో వంతెనపై ఈ నెలలోనే రాకపోకలను పునరుద్ధరిస్తామని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల వరదల కారణంగా కోతకు గురైన వంతెన అప్రోచ్ ప్రాంతంలో చేపడుతున్న పునరుద్ధరణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు.పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, నాణ్యత ప్రమాణాలతో వేగంగా పనులు పూర్తి చేసి ఈ నెలాఖరులోగా వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భవిష్యత్తులో వరదల వల్ల అప్రోచ్ రోడ్డు దెబ్బతినకుండా పటిష్ఠమైన రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. దేశ విదేశాల నుంచి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ, గోదావరి పుష్కరాలు, శ్రీరామనవమి కల్యాణోత్సవాల సందర్భంగా ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను

మిగతా 2 లో...

# ఎలుగుబంటి దాడి.. ఇద్దరు మృతి





చర్ల , ఆగస్టు 05:(ప్రజా జ్యోతి ): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో ఎలుగుబంటి దాడి తీవ్ర విషాదానికి దారితీసింది. జిల్లాలోని మార్కటోలా గ్రామ సమీపంలో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు గ్రామస్థులు ఎలుగుబంటి దాడికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఎలుగుబంటి అకస్మాత్తుగా గ్రామస్థులపై దాడి చేసింది. దాడిలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలుగుబంటి ఇంకా గ్రామ పరిసరాల్లోనే సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో మరిన్ని అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో అటవీ శాఖ బృందం ప్రయాణిస్తున్న వాహనంపై కూడా ఎలుగుబంటి దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. దీంతో అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. గ్రామస్థులు అవసరం లేకుండా అడవిలోకి వెళ్లవద్దని ఒంటరిగా సంచరించవద్దని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది. ఎలుగుబంటిని సురక్షితంగా తిరిగి అడవిలోకి తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# సింగరేణి మనుగడే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం

- మణుగూరు పీకే బ్లాక్ సింగరేణికి దక్కడం సిపిఐ, ఏఐటీయూసీ పోరాట ఫలితమే
- ఎయిర్‌పోర్టు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పాస్‌పోర్టు కేంద్రం ఏర్పాటుకు కృషి
- కొత్తగూడెం బైపాస్‌కు రూ.500 కోట్లు.. సీతారామ ప్రాజెక్టు ఆయకట్టుపై ప్రత్యేక దృష్టి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 5, (ప్రజా జ్యోతి) : మణుగూరు పీకే బ్లాక్ సింగరేణికి దక్కడం హర్షణీయమని, ఇది సిపిఐ, ఏఐటీయూసీ సంయుక్త పోరాట ఫలితమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ మనుగడ కోసం అవసరమైన చోట ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మణుగూరు పీకే ఓసీ డిప్‌ను ప్రైవేటీకరణ కాకుండా సింగరేణికే దక్కేలా చేయడంలో సిపిఐ, ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన అనంతరం ఈ నిర్ణయం వెలువడిందని, దీంతో

మిగతా 2 లో...

## ఈ నెలలోనే రెండో గోదావరి వంతెనపై రాకపోకలు

(మొదటి పేజీ తరువాయి...)

దృష్టిలో ఉంచుకొని రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. 2015 గోదావరి పుష్కరాల సందర్భంగా ఒకే వంతెన ఉండటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నత్త నడకన సాగగా, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేసిందని తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.రెండో వంతెన వినియోగంలోకి రావడంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న దరఖాస్తులు, క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సర్వేను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హ కుటుంబం సర్వేలో నమోదయ్యేలా ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలను సేకరించాలని, అర్హత ప్రమాణాలను నిశితంగా పరిశీలించి నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి లోపాలు, పొరపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. మండలాల వారీగా ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వాటిని ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిశీలించి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌కు గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రతిరోజూ సర్వే పురోగతిని పర్యవేక్షిస్తూ నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి పనులు నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని, సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేదా జాప్యానికి తావు ఉండరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత, పారదర్శకత, వేగం అనే మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

## సింగరేణి మనుగడే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి...)

కార్మికుల్లో ఆనందం నెలకొందన్నారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కూడా సింగరేణికే దక్కడం సంస్థ భవిష్యత్తుకు బలాన్నిస్తుందన్నారు. సింగరేణి కార్యకలాపాల విస్తరణకు పెనగడవ, పెనుబల్లి, రాంపురం, అనిశెట్టిపల్లి, పునుగుడుచెలక, హేమచంద్రాపురం ప్రాంతాల్లో ఓపెన్‌కాస్ట్ గనుల ఏర్పాటుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని, పారిశ్రామిక జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం అవసరమని తెలిపారు. అలాగే పోస్టాఫీసు అనుసంధానంతో పాస్‌పోర్టు కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, సానుకూల స్పందన లభిస్తోందన్నారు. జిల్లా ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు. ఇప్పటికే రూ.10 కోట్లతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు అనుమతులు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం బస్టాండ్ పునర్నిర్మాణంతో పాటు పాల్వంచ బస్టాండ్ ఆధునీకరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ రహదారి పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మరింత ఆయకట్టు అందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా గ్రామాల నుంచి కార్పొరేషన్ వరకు సీసీ రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాల కోసం నిధులు తీసుకొస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, వంగా వెంకట్ రమణమూర్తి, వైవి రావు, జి. వీరస్వామి, రత్నకుమారి, సందెబోయిన శ్రీనివాసరావు, ప్రశాంత్, జలీల్ పాషా, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

- కొత్తగూడెం కార్పొరేషన్ అప్పుల పాలు?
- రూ. 600 కోట్ల లోన్ ప్రతిపాదన వెనుక భారీ అంతర్గత వ్యూహం?
- చిన్న పనులకే ప్రెస్ మీట్లు పెట్టే నేతలు... ఈ 'భారీ వ్యవ హారం'పై ఎందుకు పెదవి విప్పడం లేదు?
- ఇది చివరికి ఎవరి 'వ్యక్తిగత హననానికి' వేదికవుతుందో మరి..?




# నట్టేట ముంచేందుకే నడుం బిగించారు..?


ప్రజాజ్యోతి
అభివృద్ధి కలకు.. అప్పే ఆధారం..!


ప్రజాజ్యోతి
కమిషన్ల కోసమే.. పక్కా ప్రణాళిక..?


ప్రజాజ్యోతి
'అశ్వద్ధామ.. కుంజరః' సూత్రం..!

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌ను అనవసరంగా అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి నట్టేట ముంచేందుకే ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయ్యారా? అంటే అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది. సుమారు రూ. 600 కోట్ల మేర లోన్ తీసుకొచ్చేందుకు వెనుక నుంచి చకచకా పావులు కదుపుతుండటం ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

అసలు ఈ లోన్ వల్ల కార్పొరేషన్‌తో పాటు స్థానిక ప్రజలపై పడేది భారీ భారమే తప్ప, పైసా ప్రయోజనం ఉండదని ప్రజా సంఘాలు, స్థానికులు నెత్తినోరు బాదుకుంటున్నా... అధికారులు, పాలకులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

### ♦ జేబులు నింపుకునేందుకే ఈ తపన?

కార్పొరేషన్‌లో నడుస్తున్న ఈ వ్యవహారంలో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్) తయారీ నుంచి ముందస్తు ప్రణాళికల వరకు అంతా అనుమానాస్పదంగానే సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాధనాన్ని, కార్పొరేషన్ నిధులను ఆసరాగా చేసుకుని తమ సొంత జేబులు నింపుకునేందుకే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారని పలువురు గట్టిగా విమర్శిస్తున్నారు. డెవలప్‌మెంట్ పేరుతో కార్పొరేషన్‌ను అప్పుల పాలు చేస్తే, రాబోయే రోజుల్లో ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజలే మోయాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

### ♦ చిన్న విషయాలకే హడావుడి... దీనిపై మాత్రం గప్‌చిప్!

ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే.. వీధుల్లో చిన్న చిన్న డ్రైనేజీ పనులు చేసినా, వీధి దీపాలు మార్చినా మైకులు పట్టుకుని ప్రెస్ మీట్లు పెట్టి ప్రచారం చేసుకునే ప్రజా ప్రతినిధులు, మరి రూ. 600 కోట్ల భారీ లోన్ ప్రాసెస్ జరుగుతుంటే ఎందుకు నోరు విప్పడం లేదు? ఇంత పెద్ద ఎత్తున అప్పు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నా, దానికి సంబంధించిన వివరాలను ఎక్కడా బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడటం లేదు? ఇందుకు సంబంధించి కనీసం ఒక్క ప్రెస్ మీట్ కూడా నిర్వహించకుండా, గుట్టుచప్పుడు కాకుండా పనులు కానిచ్చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

### ♦ ఆరోపణల పరంపర... అయినా 'నిమ్మకు నీరెత్తినట్లు'!

ఈ వ్యవహారంలో జరుగుతున్న మొదటి డిపిఆర్ తయారీ ప్రాసెస్ మరియు లోన్ మంజూరు వెనుక జరుగుతున్న పరిణామాలపై తీవ్ర స్థాయిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ, బాధ్యతగల పదవుల్లో ఉన్నవారు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంత పెద్ద భారీ బడ్జెట్ కు సంబంధించిన డిపిఆర్‌కై రెండు రోజులు వ్యవధిలోనే నోటిఫికేషన్ కథ ముగించడం, ఆ ఒక్క బిడ్డర్ తోనే ముందుకెళ్లడం ఇది పక్కా ప్రణాళికలోని భాగమేనని జిల్లా వ్యాప్తంగా లోతైన చర్చ నడుస్తోంది. అయితే ఇన్ని విమర్శలు వస్తున్నా పట్టించుకోకుండా, తమ పని తాము చేసుకుంటూ పోతుండటం వెనుక ఏ స్థాయి ప్రయోజనాలు ఉన్నాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాధనంతో ఆడుకుంటూ, కొత్తగూడెం కార్పొరేషన్ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా సాగుతున్న ఈ రూ. 600 కోట్ల లోన్ ప్రాసెస్‌పై తక్షణమే పారదర్శకత వహించాలని, అసలు నిజానిజాలను ప్రజల ముందు ఉంచాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికారం తమ చేతిలో ఉందని నేతలు, అధికారులు కలిసి వ్యవహరిస్తున్న ఈ వ్యవహారం చివరికి ఎవరి "వ్యక్తిగత హననానికి" దారి తీస్తుందో, వేదికవుతుందో వేచి చూడాల్సిందే మరి.

## జగన్నాథపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా పామర్తి కృష్ణారావు



**ములకలపల్లి, ఆగస్టు 5, (ప్రజాజ్యోతి):** మండలంలోని జగన్నాథపురం గ్రామ రైతు వేదికలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నికను నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, గాదేగోని జగదీష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పామర్తి కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా కౌలూరి ప్రసాద్, కార్యదర్శిగా గాదేగోని సతీష్ గౌడ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సున్నం సునీత, గద్దల మోహన్ రావు, ఎండి షబ్బీర్, ఎస్ కే యాకూబ్ పాషా, కాటారపు వెంకట్రావు, పెనుబల్లి వెంకటేష్, గుంటూరు ముత్తయ్య, సున్నం మంగమ్మలను నియమించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు పీడియాల వెంకటేశ్వర్లు, పద్దం నాగరాజు, జమిలి ప్రదీప్, కొవ్వాకుల మంగ, కాంగ్రెస్ నాయకులు పీడియాల బుజ్జిబాబు, అడప నాగేశ్వరరావు, ఎస్ కే అజిత్, సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్, వేముల మురళి, జలగం రవి, కోర్స ప్రసాద్, సున్నం బుచ్చిబాబు, కొవ్వాకుల గిరి, కనకం రాముతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులు, దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు, కోర్టు విచారణ, బాధితులకు పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. 2014 నుంచి 2026 జూలై వరకు జిల్లాలో మొత్తం 1,104 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, వీటిలో 196 కేసులు తప్పుడు కేసులుగా తేలగా, 908 కేసులు నిజమైనవిగా నిర్ధారణ అయ్యాయని తెలిపారు. 859 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేయగా, 12 కేసుల్లో శిక్షలు నమోదయ్యాయని, 373 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదల కాగా, 472 కేసులు కోర్టు విచారణ దశలో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం 49 కేసులు దర్యాప్తు దశలో కొనసాగుతున్నాయని తెలిపారు .దర్యాప్తులో ఉన్న ప్రతి కేసును నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి చట్టపరమైన గడువులోపు చార్జిషీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే ఆర్థిక సహాయం, పునరావాసం, న్యాయ సహాయం, రక్షణ తదితర సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ పెండింగ్ కేసులను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని, బాధితుల గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీ హక్కులు, అత్యాచారాల నిరోధక చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో చైతన్యం పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును నిరంతరం పర్యవేక్షిస్తూ పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2016 నుంచి అమలులో ఉన్న మూడు దశల పరిహార విధానం ప్రకారం, ఎఫ్ఐఆర్ నమోదైన 949 కేసుల్లో 928 కేసులకు జిల్లా కలెక్టర్ ఆమోదం లభించగా, 823 కేసులకు పరిహారం మంజూరైందని, 105 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. చార్జిషీట్లు దాఖలైన 702 కేసుల్లో 580 కేసులకు పరిహారం మంజూరైందని, 122 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టు తీర్పు వెలువడిన 7 కేసులకు సంబంధించి అన్ని 7 కేసుల్లోనూ పరిహారం పూర్తిగా చెల్లించినట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు పోక్సో కేసులను కూడా అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేస్తూ బాధిత చిన్నారులకు అవసరమైన వైద్య, న్యాయ, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజా వేదికలలో ఎస్సీ, ఎస్టీ హక్కులు, పోక్సో చట్టం, మహిళలు, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు . సైబర్ మోసాలకు గురైన ప్రజలు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ , జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ రాంబాయి, కోలూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పక్షపాతి ప్రజా ప్రభుత్వం



**ఇల్లందు, ఆగస్ట్ 5 (ప్రజా జ్యోతి)** అన్ని వర్గాల పక్షపాతి ప్రజా ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలంలోని ధనియాలపాడు, మొండితోగు, మామిడి గుండాల గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్స నిర్వహించుకోలేని స్థితిలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, సర్పంచులు పాయం లలిత, ధనసరి స్రవంతి, బాలకృష్ణ, బొజ్జయిగూడెం పంచాయతీ ఉప సర్పంచ్ అరేం కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులను అందించాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** జిల్లాలో కుష్టు అనుమానిత కేసులను త్వరితగతిన గుర్తించి వారికి తక్షణమే అవసరమైన మందులు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పలువురు వైద్యులను ఆదేశించారు, లెప్రసీ నోడల్ ఆఫీసర్స్తో నిర్వహించే నెలవారీ సమావేశంలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని డిఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ లో జరిగిన సమావేశంలో డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు అనుమానిత కేసులను త్వరితగతిన దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షకై పంపించినట్లయితే వ్యాధిని వ్యాపింపకుండా నివారించవచ్చును అని చెప్పారు, అదేవిధంగా వ్యాధిగ్రస్తులను గుర్తించిన వెంటనే మందులు ఇచ్చినట్లయితే అంగవైకల్యం బారిన పడకుండా కాపాడవచ్చు అని అన్నారు, నోడల్ పర్సన్స్ ప్రతి నెల సమావేశానికి సమయపాలన పాటిస్తూ తగినటువంటి మంత్లీ రిపోర్ట్స్ తీసుకురావాలని సూచించారు, జీరో లెప్రసీకెస్ ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొత్త కేసులను పెంచాలని సూచించడం జరిగింది. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దినేష్ , ఫిజియోథెరపిస్టు బద్రు, అసిస్టెంట్ జానకి, రెహమాన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చిన నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## న్యాయ విభాగంలో డాక్టరేట్ సాధించిన ఇల్లందు జడ్జ్





**ఇల్లందు, ఆగస్ట్ 5 (ప్రజా జ్యోతి )** రైట్ టు ఈక్వల్ ప్రొటెక్షన్ ఆఫ్ లా అండర్ ది కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా అనే అంశంపై ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, గైడ్ ప్రొఫెసర్ ఎస్వి ద్వారకానాథ్ , ప్రొఫెసర్ విజయలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది జడ్జ్ కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. జడ్జ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ విభాగంలో డాక్టరేట్ సాధించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థితికి చేరగలిగానని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివి వారి భవిష్యత్తుకు వారే పునాదులు వేసుకోవాలని, ఇతర విషయాలపై దృష్టి పెట్టకుండా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్య మంచి మార్గంలో నడిపిస్తుందని మార్గదర్శకులుగా మారాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, డిఎస్పి యు వెంకన్నబాబు కోర్టు సూపరిండెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిధులు విడుదల చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, ఆగస్టు 05:(ప్రజా జ్యోతి ):**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చివరి దశ ప్లాస్టరింగ్ పనుల కోసం ఇవ్వాల్సిన రూ.1.60 లక్షల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. చర్ల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ప్రస్తుతం రూ.3.40 లక్షలు మాత్రమే విడుదల చేసి చివరి విడతలో ఇవ్వాల్సిన రూ.1.60 లక్షలను నిలిపివేసిందన్నారు.ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిరుపేద లబ్ధిదారులు అప్పులు చేసి పనులు పూర్తి చేసుకున్నారని ప్లాస్టరింగ్ నిధులు అందక అప్పుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ప్రభుత్వం వెంటనే మిగిలిన నిధులను విడుదల చేసి లబ్ధిదారులను అప్పుల బాధల నుంచి విముక్తి కల్పించాలని కోరారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ.3,116 నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు.రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, రైతు భరోసా, రైతు బీమా, వరికి రూ.500 బోనస్, కౌలు రైతులకు రైతు భరోసా వంటి హామీలు సక్రమంగా అమలు కాలేదన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందనే నమ్మకంతో రైతులు అప్పులు తెచ్చి బ్యాంకులకు చెల్లించినప్పటికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగక అనేక మంది రైతులు మోసపోయారని ఆరోపించారు.చర్ల మండల ప్రజలకు ఎన్నికల సమయంలో ఒద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఏర్పాటు చేస్తామని ఐదు గ్రామాల గిరిజనులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. అలాగే చర్లలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు.భద్రాచలం–చర్ల ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కోరారు.

## ప్రజా చైతన్య యాత్రలను విజయవంతం చేయాలి: గుగులోత్ రామ్ చందర్



**టేకులపల్లి, ఆగస్టు05, ప్రజాజ్యోతి:**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నుంచి ఆగస్టు 12 వరకు నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా నాయకుడు గుగులోత్ రామ్ చందర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భయ్యారం, మణుగూరు ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర అశ్వరావుపేట వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. టేకులపల్లి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, యువజన, కార్మిక, కర్షక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర కళాకారుల మహా పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం, ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతూ ఉద్యమ కళాకారుడు కాంపెల్లి వంశీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ సీతారామాలయం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధి వరకు ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర కళాకారుల మహా పాదయాత్ర పోస్టర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్వంచలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారులకు ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యమ కళాకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం, ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మహా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్, పెద్దమ్మగుడి మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఉద్యమ కళాకారులు కాంపెల్లి లక్ష్మణ్, కాంపెల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేస్కేల్ ప్రకటించే వరకు పెన్ డౌన్/ షట్ డౌన్ ప్రకటించిన వి బి జి రామ్ జీ ఉద్యోగులు



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** తమకు పే స్కేల్ ప్రకటించే వరకు పెన్ డౌన్ /షట్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తామని వీబీ-జి రామ్ జి ఉద్యోగుల జాక్ సభ్యులు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి బుధవారం నోటీసును అందజేశారు, ఈ సందర్భంగా జాక్ సభ్యులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఈ పథకం నందు పనిచేస్తున్న తమ న్యాయ మైన డిమాండ్ ను రేపు సాయంత్రం లోపు పంచాయితీ రాజ్ మంత్రి ప్రకటించాలని లేని పక్షంలో దశల వారిగా ఉద్యమం చేపడతామని నోటీసులో తెలిపినట్లు తెలిపారు ,ఈ కార్యక్రమంలో జాక్ సభ్యులు సుధాకర్, పట్నాయక్, సత్యనారాయణ, రాందాస్, జహీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదాల వెంకన్న



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడంతో పాటు ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా స్థాయిలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదాల వెంకన్నను నియమిస్తూ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ గడ్డాల రమేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేస్తూ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం పెంచుకోవాలని, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేసేలా పనిచేయాలని కోరారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి యాదాల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యాదాల వెంకన్నకు అభినందనలు తెలిపారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి సిద్ధం

- కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠకు ప్రచార రథం ప్రారంభం
- జెండా ఊపి ప్రారంభించిన ఆదివాసీ జేఏసీ నాయకులు



**చర్ల, ఆగస్టు 05(ప్రజా జ్యోతి ):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న చర్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా చర్ల మండల ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రచార రథాన్ని నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ఆగస్టు 9న నిర్వహించనున్న కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించనుంది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్ చూపిన "జల్-జంగల్-జమీన్" పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 9న చర్ల మండల కేంద్రంలో జరిగే కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మండలంలోని ఆదివాసీ కుటుంబాలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు "జల్-జంగల్-జమీన్ మా హక్కు", "కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి వర్ధిల్లాలి", "ఆదివాసీ ఐక్యతే మా బలం" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాసరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు వాసం ముసలయ్య, శ్యామల తరుణ్, తాటి రామకృష్ణ, ఇర్ప ప్రకాష్, పూనెం వరప్రసాద్, కారం నరేష్, కాపుల కృష్ణ, పూజారి శ్రీకాంత్, కణితి శ్రీను, యాలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మాసాలపై అప్రమత్తంగా ఉండాలి :సీఐ తిరుపతి

- సైబర్ మోసాలపై అవగాహ నే రక్షణ



**గుండాల ఆగస్టు 5 ప్రజా జ్యోతి** సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని గుండాల సీఐ శ్రీపతి తిరుపతి అన్నారు బుధవారం గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"సురక్షకా కా తిరంగ"కార్యక్రమంలో భాగంగా గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వంద మంది విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని, మోసాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. సైబర్ నేరాలలో అనేక విధాలుగా అవగాహన లేని కారణంగా అనేకమంది మోసపోతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మోసాలను గమనించి, వీటిపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్స్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఫేక్ లింక్ మోసాలు ఇలాంటి అనేక మోసాలను సంబంధించిన సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో బ్యాంక్ ఓటిపి, పిన్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లో పంచుకోవద్దని, ఓ గేటు కాడికి పోదు టక టక మీరే వేసుకోవచ్చు ఎంతసేపు అనుమానస్పద లింకులను క్లిక్ చేయకుండా ముందుగా ధ్రువీకరించుకోవాలని తెలిపారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ మాధ్యమాలలో అపరిచిత వ్యక్తులతో పరిచయం పెంచుకొని మోసపోవద్దని సూచించారు. ఎవరైనా పోలీసుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే నమ్మవద్దని, పోలీసులు డబ్బులు గానీ వ్యక్తిగత వివరాలు గానీ ఫోన్ ద్వారా అడగరని స్పష్టం చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండండి అవగాహన పెంచుకోండి, సైబర్ నేరాల నుండి సురక్షితంగా ఉండాలని కోరారు. ప్రజల భద్రతే పోలీసుల లక్ష్మణ్ అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విజ్ఞప్తి





**చర్ల, ఆగస్టు 05:(ప్రజా జ్యోతి ):**ఎన్నికల సమయంలో చర్ల మండల ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ముఖ్యంగా వద్దీపేట చెక్‌డ్యాం నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ప్రస్తుతం ఒకే పంటకు సాగునీరు అందుతోందని ఎన్నికల సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దీపేట చెక్‌డ్యాం నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 25 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.వద్దీపేట చెక్‌డ్యాం నిర్మాణం పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అన్నారు .ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని దీనివల్ల పేద గిరిజన కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఆదివాసీల అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు కారణంగా కోరగడ్డ ప్రాంతంలోని సుమారు 10 వేల ఎకరాల సాగుభూములు నీట మునిగే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, కొత్తూరు, మొగలపల్లి, ఆనంద కాలనీ తదితర గ్రామాలకు చెందిన రైతులు తరతరాలుగా ఆ భూములపైనే ఆధారపడి జీవిస్తున్నారని బాధిత రైతులకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల భూ హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని విస్మరిస్తోందని ఆరోపించారు. కొయ్యూరు, మామిడిగూడెం, గడ్డురుగట్టు ప్రాంతాల్లో అటవీ శాఖ భూముల విషయంలో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సాగులో ఉన్న పాత పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, ఆదివాసీలపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ (ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం) జిల్లా నాయకులు గొంది మూయన్న, ఇరుప ప్రసాద్, బొర్రా సరోజిని, కొండ్రు రాజేశ్వరి, బంద నాగమణి, తెల్లం బుచ్చయ్య, తెల్లం రామకృష్ణ, తెల్లం కమల తదితరులు పాల్గొన్నారు.

# బద్లావ్ జరూరి హై' నినాదంతో ఊరూరా నిరసనగళం

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండకడుదాం.
- కేటీపీఎస్ లో 800 మెగావాట్ల 2 యూనిట్లు ఏర్పాటు చేయాలి.
- ఆగష్టు 6 నుంచి జిల్లాలో ప్రజాచైతన్య యాత్రలు.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** ప్రజావ్యతిరేక విధానాలపై ఊరూరా నిరసనగళం వినిపిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఆగష్టు 6వ తేదీ నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ పాల్వంచ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన షాబీర్పా ష మాట్లాడుతూ 'బద్లావ్ జరూరి హై - మార్పు కావాలి' నినాదంతో జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పాలకులు నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందడం లేదని, పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని మండిపడ్డారు. ఈవీఎంల నిర్వహణపై అనుమానాలు ఉన్నందున భవిష్యత్తు ఎన్నికలను బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగులు నిరాశలో కూరుకుపోతున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలులో కాలయాపన చేయడం, కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల హక్కులను హరించడం, దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. అదేవిధంగా భద్రాద్రి జిల్లాలో ప్రధాన సమస్యలైన పోడు భూములకు పట్టాలు అందక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, సీతారామ ప్రాజెక్టు జలాలు రైతాంగానికి అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు భద్రత, సంక్షేమ చట్టాలు లేక కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని, భూ నిర్వాసితులకు సమగ్ర పరిహారం చెల్లించడంలో పాలకులు అలసత్వం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, వేముల కొండలరావు, శనగారపు శ్రీనివాసరావు, గుర్రం వెంకటేశ్వర్లు, గౌతమి కృష్ణ, శేఖర్ బాబు, వైఎస్ గిరి, చెన్నయ్య, వల్లపు యాకయ్య, కాసర్ల రామారావు, ఎస్ ఏ రెహమాన్, గౌస్ పాషా, అహ్మద్ జానీ, కరీం, బిక్కులాల్, ఆలపాటి ప్రసాద్, శెట్టి చేరాలు, సత్యనారాయణ, కద్రు రమేష్, బాలాజీ, రామారావు, సంజీవరావు, ఆదిలక్ష్మి, కృష్ణ, రామకృష్ణ, అమీర్, బాబురావు, గొర్ల నరేష్, నామ నవీన్, పండు, నూనావత్ దినేష్, కాకటి రవీందర్, మౌతి లాల్, బోడ బీమా నాయక్, రాజేశ్వరరావు, కోమటి శ్రీను, రామకృష్ణ, రవి, కిరణ్, ఆదినారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డీఆర్డీఓ విద్యా చందన

- నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఆర్డీఓ విద్యా చందన బుధవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి, పెంట్లం గ్రామపంచాయతీలలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ సంఘం (వీవో) భవనం, ఎంఎంఎస్ భవనం, వర్క్ షెడ్ భవనం, స్టోరేజ్ గోదాం నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలంలోని యూనిఫాం కుట్టు కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కుట్టు పనులు, కేంద్రం పనితీరును పరిశీలించారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అన్నపురెడ్డిపల్లి మండల అభివృద్ధి అధికారి డి. రాజేశ్వరి, అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ లాకవత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ పిఎస్ పరిధిలో రెండు కేసుల్లో శిక్ష ఖరారు

- ఒక్కో నిందితుడికి ఏడాది జైలు, రూ.1000 జరిమానా

**బూర్గంపహాడ్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ):** బుర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు వేర్వేరు కేసుల్లో నిందితుడికి భద్రాచలం కోర్టు శిక్ష విధించింది. మొదటి కేసు వివరాల ప్రకారం, సారపాక కోయగూడెంకి చెందిన తాతా మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు భూపాలపల్లికి చెందిన ఎస్.కె.దారుక్ బాబుపై సిఆర్ నెం 123/2025 నమోదైంది. బిఎన్ఎస్ 331(4), 305(ఎ) సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో తుది విచారణ అనంతరం కోర్టు బహిరంగంగా తీర్పు ఇచ్చి నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ శిక్ష ఖరారు చేసింది.రెండవ కేసులో సారపాక మసీదు రోడ్డు నివాసి మల్లెంపూడి గణేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఆర్ నెం 136/2025 నమోదైంది. ఇది సిసి నెం 576/2025 గా విచారణకు వచ్చింది. ఇందులోనూ అదే నిందితుడు ఎస్.కె.దారుక్ బాబు పై 331(4), 305(ఎ) సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసులోనూ కోర్టు ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.రెండు కేసుల్లో ప్రభుత్వ తరపున ఏపీపీ శ్రీధర్ వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా ఎస్సై దేవ్ సింగ్ వ్యవహరించారు. నోడల్ అధికారిగా డి.రాఘవయ్య ఎస్ఐ, లైజన్ అధికారిగా వీరబాబు ఏఎస్ఐ, సిడిఓగా వి.బాబు వ్యవహరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా వ్యవహరించేవారికి కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఆగస్టు 10లోగా యూనిఫామ్ లు అందించాలి

- అదనపు కలెక్టర్ విద్యా చందన





**ములకలపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ):** మండలంలోని మూకమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన పాఠశాల యూనిఫామ్ ల స్టిచింగ్ హబ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్ డీఓ) విద్యా చందన బుధవారం పరిశీలించారు. యూనిఫామ్ ల తయారీ పురోగతిని సమీక్షించిన ఆమె, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు 10లోగా కనీసం ఒక్కో జత యూనిఫామ్ అందించాలని, మిగిలిన వాటిని ఆగస్టు 13లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కూడా యూనిఫామ్ లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనం (వీవో భవనం )ను పరిశీలించి, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, ఎంపీడీఓ సత్యనారాయణ, ఈజీఎస్ ఏపీడీ వెంకటరమణయ్య, ఏపీఎం రామ్ కుమార్, సీసీ కె. వెంకటేశ్వర్లు, వీవోఏ లలిత, పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్, వీవో అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల మార్పు కోరుతూ వినతిపత్రం

- పినపాక నియోజకవర్గ ఆర్వోను కలిసిన బీఆర్ఎస్ నేతలు



**బూర్గంపహాడ్,ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ):** సర్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 10వ తేదీలోపు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పినపాక నియోజకవర్గంలోని పలు గ్రామాల ఓటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు.సారపాక, తాళ్ళగోమ్మూరు, కోయగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని పలువురు ఓటర్లు తమ ఇంటికి సమీపంలో పోలింగ్ కేంద్రం ఉండగా, ఓటు వేసేందుకు మాత్రం దూరంగా ఉన్న మరో పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కారణంగా ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఓటు వేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేసవి,వర్షం వంటి ప్రతికూల పరిస్థితుల్లో దూరం ప్రయాణించడం వల్ల చాలామంది ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కాగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఆయా ప్రాంతాలకు సమీపంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఓటింగ్ శాతం పెరగడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఐటిడిఓ పిఓ, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ ను వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, తుపాకుల రవి, తిరుపతి ఏసోబు, సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, చల్లకోటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- డాక్టర్ గరికే శ్రీనివాస్



**ములకలపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామగ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్పాట్ హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ గరికె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆదివాసీలు జీవనోపాధి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, హక్కుల పరిరక్షణకు గుర్తింపుగా ఐక్యరాజ్యసమితి 1994లో ప్రతి ఏడాది ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలంతా ఐక్యంగా దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని ఆయన కోరారు.

# అలా వచ్చారు... ఇలా వెళ్లారు

- వినతిపత్రాలకే పరిమితమైన మంత్రి పర్యటన
- సమస్యలు చెప్పుకోలేక వెనుదిరిగిన ప్రజలు





**చర్ల, ఆగస్టు 05: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాజేడు మండలంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ మార్గమధ్యంలో చర్ల మండలంలో కొద్దిసేపు ఆగి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మండలవాసులను కలిశారు. మంత్రి రాకతో చర్ల మండల ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురించాయి. ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి హామీ పొందాలని భావించిన మండల ప్రజలు వినతిపత్రాలతో తరలివచ్చారు. అయితే మంత్రి పర్యటన అత్యంత స్వల్పకాలానికే పరిమితమవడంతో ప్రజల ఆశలు ఆశలుగానే మిగిలిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి పర్యటన సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు, మహిళలు తమ ప్రాంత సమస్యలను వివరించేందుకు ఆసక్తిగా ఎదురుచూశారు. ముఖ్యంగా రహదారుల దుస్థితి, తాగునీటి సమస్యలు, సాగునీటి సౌకర్యాల కల్పన, ఆర్టీసీ బస్సుల కొరత, విద్యా, వైద్య సదుపాయాల లోపం, నిరుద్యోగ యువత సమస్యలు, గిరిజన గ్రామాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పనులు, ఇతర మౌలిక వసతుల అంశాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా వినతిపత్రాలు సిద్ధం చేసుకుని వచ్చారు.అయితే మంత్రి వినతిపత్రాలను స్వీకరించినప్పటికీ వాటిలోని సమస్యలను వివరంగా వినేందుకు లేదా సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చేంత సమయం కేటాయించలేదని ప్రజలు వాపోయారు. సమస్యలను రెండు మూడు మాటల్లో చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని పూర్తి వివరాలు చెప్పే అవకాశం లేకుండానే మంత్రి తదుపరి కార్యక్రమానికి వెళ్లిపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని పలువురు తెలిపారు.చర్ల మండలం సరిహద్దు గిరిజన ప్రాంతం కావడంతో అనేక సంవత్సరాలుగా పలు సమస్యలు పేరుకుపోయాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు స్వయంగా మండలానికి రావడం అరుదైన సందర్భం కావడంతో ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందనే ఆశతో ప్రజలు ఎదురుచూశారు. అయితే మంత్రి పర్యటన కేవలం మర్యాదపూర్వక పలకరింపులకే పరిమితమైందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసారు. మంత్రి అలా వచ్చారు... ఇలా వెళ్లారు... అన్నట్లుగా పర్యటన ముగిసిపోయిందని కనీసం అరగంట సమయం కేటాయించి ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ఉంటే మండల ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన కలిగేదని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. సమస్యలను స్వయంగా వినే అవకాశం లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని మండలవాసులు అన్నారు .మంత్రి పర్యటన అనంతరం రాజకీయ వర్గాల్లోనూ చర్చ కొనసాగుతోంది. ప్రజలతో మరింత సమయం గడిపి వారి సమస్యలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు, చర్ల మండలానికి ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని మండలవాసులు కోరుతున్నారు. త్వరలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా చర్ల మండలాన్ని సందర్శించి ప్రజలతో సమావేశమై ప్రతి సమస్యను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి గడువు నిర్ణయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం చర్ల మండలంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నిందితుల అరెస్టు చేయాలని బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా



**టేకులపల్లి, ఆగస్టు05,ప్రజాజ్యోతి:** ప్రేమ వ్యవహారంలో బెదిరింపులు, మానసిక వేధింపుల కారణంగానే గుగులోత్ శ్రీకాంత్ జూలై 20న ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ, కేసులో నమోదైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు బుధవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, శ్రీకాంత్ ప్రేమించిన యువతి తన ప్రేమను నిరాకరించిన అనంతరం, ఆమెను కలవడానికి లేదా మాట్లాడేందుకు ప్రయత్నిస్తే చంపేస్తామని హనుమతండాకు చెందిన గుగులోత్ హాము, చీమలపాడుకు చెందిన సచిన్ బెదిరించారని ఆరోపించారు. ఈ బెదిరింపులు, మానసిక వేధింపులను తట్టుకోలేక శ్రీకాంత్ జూలై 20న ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.ఈ ఘటనపై జూలై 21న శ్రీకాంత్ కుటుంబ సభ్యులు టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్న నిందితులను ఇప్పటి వరకు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచలేదని వారు ఆరోపించారు.తక్షణమే నిందితులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని బాధిత కుటుంబ సభ్యులు హెచ్చరించారు.

## తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ రక్షణ

- సర్పంచ్ కుంజా వినోద్



**ములకలపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ):** మండలంలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీ పరిధి తోగ్గూడెంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ కుంజా వినోద్ పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. గ్రామంలో ని గర్భిణీ లకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సునీష్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవాని, జగన్నాథపురం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చేకుర్తి రామాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోయం బోడప్ప, గాదెగోని జగదీష్, బీఎల్ఏ సున్నం నాగేష్, మిడియం నారాయణ, కూరం రామకృష్ణ, ములకలపల్లి మం డల బీఎల్ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గుంట్రు సాయి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఆర్ సి ఓ గా వెళ్లిన నాయక్



**గుండాల ఆగస్టు 5 ప్రజా జ్యోతి** గుండాల గురుకులం కాలేజీ ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహిస్తూ నా బానోత్ లక్ష్మీనారాయణ నాయక్ ఇంచార్జ్ ఆర్ సి ఓ గా వెళ్లారు. బుధవారం మహబూబాద్ జిల్లా ఆర్ సి ఓ గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో గుండాల గురుకులం కాలేజీ ప్రిన్సిపల్ గా సత్యనారాయణ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు ఇంతకాలం పనిచేసి మహబూబాబాద్ గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గా వెళ్లిన నారాయణ నాయక్ ను పలువురు ప్రశంసించారు ఇంచార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్న సత్యనారాయణ కు ప్రిన్సిపల్ గా వ్యవహరించనున్నారు.

## రోడ్డు పక్కన నిలిపిన బైక్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**ఆళ్ళపల్లి,ఆగస్టు5(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ (45) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం ఉదయం గుండాల మండలం సాయనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా బాటన్న నగర్ సమీపంలోని మూలమలుపు వద్ద మూత్ర విసర్జన కోసం తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపాడు. అదే సమయంలో ఇల్లందు నుంచి గుండాల వైపు వెళ్తున్న లారీ బైక్‌ను ఢీకొనడంతో మల్లేష్ కుడి కాలు విరిగింది.స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా, ఆళ్లపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది పరమ సునీల్ కుమార్, ఈఎంటీ ఆకాష్ సంఘటన స్థలానికి చేరుకుని మల్లేష్‌కు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అతడిని ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

- ఏవో అరుణ్ కుమార్



**ములకలపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే యూరియా, డీఏపీ, ఎస్ ఎస్ పీ, ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు జరుగుతాయని మండల వ్యవసాయాధికారి అరుణ్ కుమార్ తెలిపారు. ఎరువులు కొనుగోలు చేయాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని, ఆధా ర్ కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో ఓటిపి ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫార్మర్ ఐడీ లేని రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్త విధానంతో ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అర్హు లైన రైతులకు మాత్రమే సబ్సిడీ ఎరువులు అందుతాయని అన్నారు. రైతులు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఏవో కోరారు.

## అనారోగ్యంతో ఉన్న ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రంను పరామర్శించిన సిపిఐ నాయకులు

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5,(ప్రజా జ్యోతి )** పాల్వంచలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రం ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని పాల్వంచ కు వచ్చిన సందర్భంగా ఆయనను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల సిపిఐ అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, జిల్లా నాయకులు ఉపశెట్టి రాహుల్ లు పరామర్శించారు. బుధవారం టీచర్స్ కాలనీలోని వీరభద్రం నివాస గృహంలో ఆయనను శస్త్రచికిత్స విషయమై అడిగి తెలుసుకున్నారు.